# ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా జతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**తేది:07.08.2023**

ద్రావిడ విశ్వవిద్యాలయం నోడల్ ఆఫీసర్ డా.డి.మాబుని ఆధ్వర్యంలో "జాతీయ చేనేత దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించారు. సోమవారం వర్శిటీ శ్రీ కందుకూరి వీరేశలింగంపంతులు ఆడిటోరియంలో చేనేత దినోత్సవం సందర్భంగా వర్శిటీ విద్యార్థినులు చేనేత వస్త్రాలను ధరించి ప్రదర్శనలు చేపట్టగా అందర్నీ ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... స్వదేశీ ఉత్పత్తులను, వస్తువులను మనం ఉపయోగించుకోవడం లేదని అన్నారు. భారతదేశంలో అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేసేటువంటి పనితనం ఉన్న వారు ఉండేవారని అన్నారు. చేతితో నేసే వారిని చేనేత అంటారని.. మహాత్మా గాంధీ లాంటి వారు సొంతగా నేసిన వాటినే వేసుకునేవారని అన్నారు. అయితే మగ్గం నేయడం చాలా కష్టంతో కూడుతున్న పని అని, ప్రస్తుతం మిషనరీలు వచ్చి పూర్తిగా పద్ధతి మారిపోయిందన్నారు. మన పెద్దలు మనం తయారు చేసిన వస్త్రాలను ధరించాలని.. విదేశీ వస్త్రాలను ధరించరాదని ఆనాటి నుండే పిలుపునిచ్చే వారన్నారు. నందమూరి తారకరామారావు ప్రభుత్వంలో చేనేతలకు చేయూతనివ్వాలన్న ఉద్దేశంలో రేషన్ డీలర్ల ద్వారా పంచెలు, చీరలు ఇచ్చేవారన్నారు. చేనేత వారికి ఉపాధిని కల్పించేందుకు ప్రభుత్వమే కొనుక్కొని రేషన్ కార్డుదారులందరికీ కూడు, గూడు, గుడ్డ పథకం కింద పంచేవారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో సైతం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేనేతకు చేయూతనిచ్చేందుకు ప్రతి సంవత్సరం రూ.20 వేల వరకు ఆర్థిక సహాయం అందస్తున్నారని అన్నారు. చేనేత వస్త్రాలు వేసుకుంటే వచ్చే హుందాతనం మరే వస్త్రాలు ధరించినా రావని స్పష్టం చేశారు. వారాని ఒక్కరోజైనా చేనేత వస్త్రాలు ధరించి చేనేత వారిని ప్రోత్సహించాలని కోరారు.

వక్తగా వచ్చేసిన వర్శిటీ ఎగ్జామినేషన్స్ డీన్ ఆచార్య అరవింద్ కుమార్ మాట్లాడుతూ... ఆంగ్లేయులు భారతదేశానికి రాకముందు సంపన్న దేశంగా ఉండేదని అన్నారు. ఈ రోజు స్వదేశీ ఉద్యమాన్ని స్మరించుకునే రోజుగా జరుపుకుంటారని.. ఈ ఉద్యమం 1905లో ప్రారంభమైందన్నారు. వ్యవసాయం తరువాత రెండవ స్థానంలో చేనేత పరిశ్రమ ఉండేదన్నారు. ప్రస్తుతం భారతదేశంలో 68 లక్షల మంది చేనేత ద్వారా ఉపాధి పొందుతున్నారని అన్నారు. ముఖ్యంగా చేనేత రంగంలో 70 శాతం మంది కార్మికులు లేదా అనుబంధ కార్మికులు ఉన్నారన్నారు. అయితే చేనేతలు మన దేశంలో ఎప్పటికీ ఎదగలేకపోతున్నారని, నిరాశకు గురవుతున్నారని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం వారికి ఆర్థికంగా ప్రోత్సాహం కల్పించేందుకు వారు సమాజానికి చేసిన సహకారాన్ని గుర్తించడానికి ప్రతి సంవత్సరం ఆగష్టు 7వ తేదీ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తూ.. వారికి అంకితమిచ్చారని అన్నారు. మన కాళహస్తిలో చేనేత వస్త్రాలు నేస్తారని.. అక్కడ చిన్న రుమాలైనా కొనుక్కోవాలన్నారు. పోచంపల్లి, పద్మావతి శారీ సెంటర్, కాంచీపురం పట్టు, పొందూరు, బెనారస్ పట్టు లాంటి ఎన్నో గొప్ప గొప్ప వస్త్రాలు మన భారతదేశంలో దొరుకుతుందన్నారు. యారో షర్ట్స్, రైమాండ్స్, వాన్ హుస్సేన్ లాంటి ఫారిన్ బ్రాండ్లుకు నూలును ఎగుమతి చేసేది భారతదేశంలోని మహారాష్ట్ర కంపెనీ అయిన అరవింద్ మిల్స్ అన్నారు. అయితే వారు మన నూలుపై వారి బ్రాండ్లను ప్రింట్ చేసుకుని అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. గుజరాత్‌లోన సూరత్ నుండి ప్రపంచం మొత్తం టెక్స్‌టైల్స్ ఎగుమతులు చేస్తున్నామన్నారు. కావున ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్త్రాలు, వస్తువులను కొనుక్కోవాలని సూచించారు.

అనంతరం చేనేత వస్త్ర ప్రదర్శనలో ఆకట్టుకున్న విద్యార్థినులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం, నోడల్ ఆఫీసర్ డా.డి.మాబుని, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**






AquaKing




DRAVIDIAN UNIVERSITY
Knowledge is Power


DRAVIDIAN UNIVERSITY
Knowledge is Power


DRAVIDIAN UNIVERSITY

